BHARATH SAMACHAR DIGITAL

20, నవంబర్ 2025, గురువారం భారత్ సమాచార్

కార్తీక మాసం అమావాస్య సందర్భంగా అన్నప్రసాద ప్రారంభం



భారత్ సమాచార్, నంద్యాల జిల్లా: కార్తీక మాసం చివరి రోజు అమావాస్య సందర్భంగా ప్రధమనందీశ్వర స్వామి దేవస్థానంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. రామకృష్ణ విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి, శ్రీమతి సుజలా, నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, నంది పైప్స్ సంస్థ ప్రతినిధులు రామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, శేశిరెడ్డి, వంశీ, మహేష్ రెడ్డి తదితరులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. గతంతో పోలిస్తే ఇప్పుడు ఈ క్షేత్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. నెలరోజుల పాటు అన్నప్రసాదం నిర్వహించడం మహత్తరమైన సేవ అని, భవిష్యత్తులో అన్నదాన సమితి మరింత సమర్థవంతంగా భక్తులకు సేవలు అందించాలని వారు సూచించారు.

© 2025 Bharath Samachar